## 29. (81)

### "నా ప్రభువా నా దేవా" యోహాను 20:28

పల్లవి: సుందర రక్షకుడా మాదు స్వతంత్ర్యమైన దేవా

అ॥ప॥ ఎల్లప్పుడు మేము నిన్నే స్తోత్రించు
చుండు స్తుతి యిదియే సుందర రక్షకుడా

1. రాజాధిరాజ నీవే మా – షారోను రోజ నీవే
త్వరగా వత్తుననిన గొప్ప దేవా – నరుల మము జూడుమా ॥సుం

2. వ్యాధిగ్రస్తుల వైద్యుడా – యూదా – గోత్రమున బుట్టితి
నార్తురాలైన నాయీను విధవ – కుమారుని లేపితివి ॥సుం

3. రత్నవర్ణ వదనుడా – యూద – కన్య మరియ కాత్మజా
మన్నించి పరమున జేర్చువాడా – మమ్ముప్రేమజూడుమా ॥సుం

4. నాకము పట్టలేని – వాడా – లోకమునకు వచ్చితీ – జీవ
పానమిచ్చి దాహము తీర్చితివి – హీనునిలో నుండుమా ॥సుం

5. మార్గం, సత్యం జీవమై మమ్ము కున్నక కాపాడుచు – అర
చేతిలోమమ్ము చెక్కి యున్నవాడా మంచిగొల్ల బోయుడా ॥సుం

6. ఆశ్చర్యకరుడ నీవే – మంచి ఆలోచన కర్తయు
బలుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధాన కర్తయు ॥సుం

7. హల్లెలూయా పాడను – మహా – సత్యాత్మ వరమీయను
న్యాయముతీర్చుట కేతెంచువాడా – నిల్వక రారమ్మయా ॥సుం